ఉప్పల్‌లో మందకొడిగానే ఓటింగ్

- ఓటింగ్‌పై ఆసక్తి చూపని ఉప్పల్‌వాసులు
- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
- ఉప్పల్‌లో 46.2 శాతమే ఓటింగ్



ఉప్పల్ పెద్ద మజీద్ వద్ద ఉదయం 7 గంటల నుంచి బారులు తీరిన ఓటర్లు



గాంధీనగర్‌లో ఓటు వినియోగించుకున్న కేసీసీసీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి సంజీవరెడ్డి, యువకులు

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో గురువారం ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. పెద్దఎత్తున సీఆర్‌పీఎఫ్ బలగాలను రంగంలోకి దించడంతో పాటు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండటంతోనే ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు.

ఓటింగ్‌పై అనాసక్తి..

ఓటింగ్‌పై ఉప్పల్ ప్రజలు అనాసక్తి చూపారు. పోలింగ్ రోజు ఉదయం నుంచే బారులు తీరినా చివరకు గతం కంటే అతి తక్కువ ఓటింగ్ జరగడం శోచనీయం. 2018 ఎన్నికల్లో ఉప్పల్‌లో 52 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఈ సారి కేవలం 46.2 శాతానికే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

ఉప్పల్‌లో ఓటింగ్ సరళి ఇలా..

ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు 5 శాతం మాత్రమే ఓటింగ్ నమోదు కాగా 9 గంటల నుంచి 11 గంటల వరకు 15.1 శాతం నమోదు కాగా 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 26.1 శాతం, ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 34.2 శాతం వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 46.2 శాతంతో పోలింగ్ ముగిసింది.

మొరాయించిన ఈవీఎంలు

ఉప్పల్‌లో ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం కావాల్సిన ఓటింగ్ పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో అరగంట పాటు ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. చిలుకానగర్ ఎస్ఎస్ గ్రామర్ స్కూల్ బూత్ నంబర్–386లో ఈవీఎంలు మొరాయించడంతో దాదాపు 35 నిమిషాలు ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. పోలింగ్ బూత్ నంబర్–349 ఉప్పల్ పెద్ద మజీద్ వద్ద అరగంట పాటు ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడాల్సి వచ్చింది. పోలింగ్ స్టేషన్ల వద్ద ర్యాంప్ సరిగ్గా లేక పోవడంతో వృద్ధులు, వికలాంగులు కేంద్రంలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు.

ఉప్పల్‌లో ఓటు వేసిన పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ పెద్ద మజీద్ వద్ద ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, సతీమణి కార్పొరేటర్ రజితతో కలిసి ఓటును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకే పోలింగ్ స్టేషన్ 349కి చేరుకుని ఓటును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

కాప్రా: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కాప్రా సర్కిల్‌లో ప్రశాంతంగా ముగిసింది. కాప్రా సర్కిల్‌లో కాప్రా, ఏఎస్‌రావు నగర్, చర్లపల్లి, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ, నాచారం, మల్లాపూర్ డివిజన్లలో మొత్తం 3,08,369 ఓటర్లకు 245 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కావడంతో ఓటర్లు కాస్త బారులు తీరినా అనంతరం మందకొడిగానే సాగి మధ్యాహ్నం వరకు కొన్ని కేంద్రాలు ఓటర్లు లేక వెలవెలబోయాయి. అనంతరం సాయంత్రం కాస్త పుంజుకుని పోలింగ్ కేంద్రాలకు క్యూకట్టారు. కొన్ని కేంద్రాల్లో సమయం ముగిసినా గేటులోపు ఉండటంతో క్యూలో ఉన్నవారు ఓటు వినియోగించుకున్నారు. కాప్రాలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాప్రా కందిగూడలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్, కుషాయిగూడలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఓటును వినియోగించుకున్నారు. హెచ్‌బీకాలనీ తిరుమలనగర్‌లో కార్పొరేటర్ ప్రభుదాస్ తన ఓటును వినియోగించుకున్నారు.

సమయం ముగిసింది.. వెళ్లండి

కాప్రా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి ఓ వ్యక్తి ఆలస్యంగా రావడంతో ఓటు వేసేందుకు అధికారులు అనుమతించలేదు. మరోవైపు నోబుల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ సమయం ముగిసినా ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం 5 గంటలలోపు పోలింగ్ కేంద్రానికి ఓటర్లు చేరుకున్నవారికి ఓటు వేసేందుకు అనుమతించారు. దీంతో సమయం ముగిసిన తర్వాత కూడా క్యూలో దాదాపు 70 మంది వరకు వేచి ఉండి ఓటును వినియోగించుకున్నారు.

గతంలోకంటే తక్కువే..

- మల్కాజిగిరిలో పోలింగ్ 46.8 శాతం
- గత ఎన్నికలకంటే తగ్గిన పోలింగ్ శాతం
- అధికారుల తీరుపై ఓటర్ల ఆగ్రహం
- మొరాయించిన ఈవీఎం ఆలస్యంగా ఓటింగ్



పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాజకీయ పార్టీల అంచనాలను తలకిందులు చేస్తూ పోలింగ్ శాతం తగ్గింది. 429 పోలింగ్ బూత్‌ల్లో సుమారు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి బోయిన్‌పల్లిలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అల్వాల్ ఐటీఐ కాలేజీలో, బీజేపీ అభ్యర్థి రాంచందర్‌రావు తార్నాకలో ఓటును వినియోగించుకున్నారు.

ఓటు వినియోగించుకున్న ప్రముఖులు..

మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, విజయశాంతి, సబితాకిషోర్, మీనారెడ్డి, రాజ్యలక్ష్మి, సునీతాయాదవ్, శ్రవణ్, ప్రేమ్‌కుమార్, మేకల సునీత యాదవ్, ఇండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్, టీపీసీసీ కార్యదర్శి ఎజాకిల్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ తదితరులు ఓటును వినియోగించుకున్నారు.

పోలింగ్ సరళి ఇలా..

ఉదయం 7 నుంచి 9 గంటల వరకు	5.81%
ఉదయం 9 నుంచి 11 గంటల వరకు	14.74%
ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు	26.09%
1 గంట నుంచి సాయంత్రం 3 గంటల వరకు	39.05%
సాయంత్రం 3 గంటల నుంచి 5వరకు	46.08%

పోలింగ్ శాతంలో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది

పోలింగ్ తగ్గడానికి కారణాలు..

గత ఎన్నికల్లో(2019)లో 53.2 శాతం నమోదు కాగా ఈ సారి 46.08 శాతం నమోదైంది. ఈ సారి ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరినా ఓటింగ్ శాతం పెరగకపోవడం గమనార్హం. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో గంటసేపు ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. యువతీ యువకులు ఉత్సాహంగా మొదటిసారి ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఓటింగ్ పెరగడానికి ఎన్నికల సంఘం ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం కనిపించలేదు. చాలా మందికి ఓటరు స్లిప్స్ అందకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరికి ఓటు వేసే అవకాశం ఉన్నా సుదూరంగా పోలింగ్ కేంద్రం రావడం, ఒకే కుటుంబంలోని వారికి వేర్వేరు పోలింగ్ స్టేషన్‌లో ఓటింగ్ వేయడానికి ఉండటం కూడా కారణంగా భావిస్తున్నారు. పోల్ స్లిప్స్‌ను రాజకీయ పార్టీలను పంచడానికి ఎన్నికల కమిషన్ నిరాకరించినప్పటికీ వాటిని పంపిణీ చేయాల్సిన అధికారులు, సిబ్బంది వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.

ఓటు వేసేందుకు లండన్ నుంచి..



మల్లాపూర్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటు వినియోగించుకునేందుకు నాచారం ప్రాంతానికి చెందిన నెమలికొండ సందీప్ లండన్ నుంచి వచ్చారు. లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న సందీప్ రెండు రోజుల ముందుగానే నాచారం చేరుకున్నారు. ఓటును వినియోగించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచాడు.

ఓటర్లను ఆకర్షించేందుకు మోడల్ పోలింగ్ బూత్



మోడల్ పోలింగ్ బూత్ వద్ద సెల్ఫీ దిగుతున్న ఓటర్లు

బోడుప్పల్: బోడుప్పల్‌లోని ప్రభుత్వ మండల ప్రజాపరిషత్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన 435 పోలింగ్ బూత్‌లో ఓటర్లను ఆకర్షించేందుకు వినూత్న రీతిలో మోడల్ పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటర్ల ఆకర్షించే విధంగా ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్‌లో రిలాక్స్ కోసం, ఓటింగ్ అనుభవాన్ని అందించడం కోసం రంగోలి, రంగు రంగుల బెలూన్లు, పువ్వులు మొదలైన వాటితో ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేశారు. పూలతొట్లు, కారిడార్లు, ఓటర్ అవగాహన, సందేశాల కట్ అవుట్లు, పోస్టర్లు అందంగా అలంకరించారు. వినూత్న సెల్ఫీ పాయింట్, మినరల్ వాటర్, నీడతో కూడిన వెయిటింగ్ రూంలు, కూర్చోడానికి కుర్చీలు, ప్రథమ చికిత్స పాయింట్, ప్రత్యేక మరుగుదొడ్లు, ర్యాంప్‌లు, వీల్ చైర్, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రవేశ ద్వారం వద్ద యువతులు ఓటర్లకు గులాబీ పువ్వులను ఇచ్చి స్వాగతం పలికారు. సెల్ఫీ పాయింట్ ఓటర్లను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో ఓటర్లంతా కమిషనర్ జి.వేణుగోపాల్ రెడ్డి, సిబ్బందిని ప్రశంసలతో ముంచెత్తారు. అనేక మంది ఓటర్ల సెల్ఫీలు దిగారు.



చిలుకానగర్‌లో వృద్ధురాలిని పోలింగ్ స్టేషన్‌కు తీసుకెళ్తూ..







కాప్రా నోబుల్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో సమయం ముగిసిన తర్వాత బారులుతీరిన ఓటర్లు



కుషాయిగూడలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

బోడుప్పల్‌లో 59.36 శాతం పోలింగ్



ఓటును వినియోగించుకున్న వజ్రేష్‌యాదవ్ దంపతులు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో గురువారం జరిగిన ఎన్నికల్లో 59.36 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 93,293 ఓట్లు ఉండగా 54,782 మంది ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. దీంతో బోడుప్పల్‌లో 59.36 పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ దంపతులు, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహరెడ్డి, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్‌లు తొలుత బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఓటు హక్కును వినియోగించుకున్నారు.



మొదటిసారి ఓటు వేసిన యువతి అమృతవాణి



బోయిన్‌పల్లిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు



మేడిపల్లిలో..

మల్లారెడ్డి, వజ్రేష్‌యాదవ్ ఆలింగనం



బోడుప్పల్: బోడుప్పల్ ఇందిరానగర్ పోలింగ్ బూత్‌ల వద్ద గురువారం ఓటర్ల సరళిని పరిశీలించడానికి వచ్చిన బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ తారసపడ్డారు. అందరి ముందు వారిద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ దర్భాషలాడుకున్న వారు ఒక్కసారి ఒకరి భుజాలపై మరొకరు చేతులు వేసుకుని విక్టరీ చూపించారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఓటర్లు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు.



కాప్రాలో ఓటును వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్ భరత్‌నగర్‌లోని ఆంధ్ర యువతి మండళి పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి దంపతులు



అల్వాల్‌లో ఓటు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే మైనంపల్లి, ఆయన సతీమణి వాణి



ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, సతీమణి శైలజ, కూతురు ధనలక్ష్మీ



తార్నాకలో ఓటు వినియోగించుకుంటున్న బీజేపీ అభ్యర్థి రాంచందర్‌రావు



ఓటు వినియోగించుకున్న ఇండియా క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ దిలీప్



ఓటు వినియోగించుకున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



మొదటిసారి ఓటు వినియోగించుకున్న బీటెక్ విద్యార్థిని యుక్తా సోని



గౌతంనగర్‌లో టీటీడీ బోర్డు సభ్యులు రమణారెడ్డి దంపతులు



గౌతంనగర్‌లో ఓటు వేసేందుకు వెళ్తున్న వికలాంగ వృద్ధుడు